TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 33 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.27.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




# ఎన్నికల తేదీని బీజేపీయే నిర్ణయిస్తుంది



పాట్నా: అమృత్ తెలంగాణ: గతంలో జరిగిన ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వాటి తేదీని ఎన్నికల కమిషన్ (ఈసీఐ)కు బదులు బీజేపీనే నిర్ణయిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల చోరీకి జరుగుతున్న యత్నాలపై ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా ఎందుకు ఒక్కమాట కూడా మాట్లాడట్లేదని ప్రశ్నించారు. 'ఓటరు అధికార యాత్ర'లో భాగంగా బీహార్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం మరో 40 ఏండ్లపాటు అధికారంలో ఉంటుందని అమిత్‌షా అన్నారని.. ఆ విషయం ఆయనకు ఎలా తెలుసని రాహుల్ ప్రశ్నించారు. ఈ విధంగా ఓట్ల చోరీకి పాల్పడితే ఎన్నేళ్లైనా అధికారంలో ఉండొచ్చని ఎద్దేవా చేశారు. కొన్నేండ్ల క్రితం గుజరాత్ ఎన్నికల్లో మొదలైన ఈ ఓట్ల చోరీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వరకు వచ్చిందని అన్నారు. ప్రతి రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కచ్చితంగా ఎన్నికల తేదీలను మారుస్తారని ఆరోపించారు. వీటిని ఎవరూ ప్రశ్నించకుండా, ఎన్ని అక్రమాలు జరిగినప్పటికీ ఎన్నికల కమిషన్‌పై కేసు నమోదు చేయకుండా చట్టం తీసుకొచ్చారని అన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, మణిపూర్ వంటి రాష్ట్రాల్లో ఎక్కడెక్కడ కొత్త ఓటర్లు వచ్చారో అక్కడ బీజేపీ విజయం సాధించిందని అన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై ఎప్పటికైనా కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. బీహార్ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఇండియా కూటమి ఎంత దూరమైనా వెళ్తుందన్నారు. ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించలేదు..అది రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమని అన్నారు. ఇప్పుడు మనం ఓటు హక్కును కోల్పోతే..రాజ్యాంగాన్ని ఎన్నటికీ రక్షించుకోలేమని తెలిపారు. " నేను అబద్ధం చెప్పడం లేదు. నా వద్ద నిజాలు ఉన్నప్పుడు మాత్రమే మాట్లాడుతాను. ఈ ఓట్‌చోరీపై ఒక్క బీజేపీ నాయకుడు కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ప్రధాని మోడీ, అమిత్ షా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దొంగ ఎప్పుడూ నిశబ్ధంగానే ఉంటాడు ఎందుకంటే దొంగతనం చేశానని అతడికి తెలుసు. రాజ్యాంగం లేకపోతే కనీసం రైతులు కూడా ఏం చేయలేరు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ త్రివర్ణ పతాకం ముందు సెల్యూట్ చేసేది కాదు. ఇప్పుడు చేస్తోంది కానీ, లోపల మాత్రం చాలా ఇబ్బందిగా ఫీల్ అవుతోంది" అని రాహుల్ అన్నారు.

రాహుల్ పోరాటానికి బాసటగా సీఎం రేవంత్‌రెడ్డి..

ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా.. బీహార్‌లో మంగళవారం జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో రేవంత్ రెడ్డి , ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), పొన్నం ప్రభాకర్ తదితరులు బీహార్‌లోని సుపాల్‌లో యాత్రలో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ,ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులు వాహనంపై ఓటర్లకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ప్రయాణమార్గంలో ప్రజలకు స్వాగతం పలుకుతూ చేతులు ఊపారు.




# లైంగికదాడి కేసులో 51ఏండ్ల జైలు

తిప్పర్తి అమృత్ తెలంగాణ: నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. బాలికపై లైంగికదాడి కేసులో తిప్పర్తికి చెందిన మహమ్మద్ ఖయ్యూంను దోషిగా నిర్ధారించింది. కోర్టు ఇన్‌చార్జి జడ్జి రోజారమణి.. నేరస్థునికి 51 ఏండ్ల జైలు శిక్ష విధించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. 2021లో తిప్పర్తి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలిక ఇంటికి వస్తుండగా షేక్ మహమ్మద్ ఖయ్యూం బలవంతంగా తన బండిపై ఎక్కించుకునాడు. ఓ పాడుబడ్డ ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడి చేశాడు. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పట్లో కేసు నమోదైంది. మూడున్నరేండ్లపాటు సాగిన విచారణ అనంతరం నిందితునిపై నేరం రుజువు కావడంతో కోర్టు మంగళవారం తుది తీర్పును వెల్లడించింది. లైంగికదాడి కేసులో 20 ఏండ్లు, పోక్సో కేసులో 20 ఏండ్లు, ఎస్సీ ఎస్టీ కేసులో పదేండ్లు, సెక్షన్ 506(బాలికపై బెదిరింపులు) కేసులో మరో ఏడాది.. మొత్తం 51 ఏండ్ల శిక్ష, రూ.80వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. బాధితురాలికి రూ.7 లక్షలు పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టులో చార్జిషీట్ సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా కృషి చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, ఏఎస్ఐ మట్టయ్య, ప్రాసిక్యూషన్‌కు సహకరించిన నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి, సీఐ కె.కొండల్‌రెడ్డి, తిప్పర్తి ఎస్ఐ వి.శంకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సీడీఓ కిరణ్ కుమార్, లైజన్ అధికారులు, పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్‌ను జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అభినందించారు.

# యూరియా కోసం అన్నదాతల ఆందోళనలు



అమృత్ తెలంగాణ: పత్తి, మొక్కజొన్న, వరి, కంది తదితర పంటలను రక్షించుకునేందుకు రైతులు పడరానిపాట్లు పడుతున్నారు. పంటలకు యూరియా చల్లేందుకు రైతులు అన్ని పనులు వదిలేసుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) కేంద్రాల వద్ద పడిగాపులుకాస్తున్నారు. తెల్లవారుజాము నుంచే పీఏసీఎస్ కేంద్రాల వద్ద నిల్చున్నా యూరియా అందడం లేదు. రాష్ట్రానికి యూరియాను పంపాల్సిన కేంద్రం పట్టించుకోవడం లేదు. అధికారులు మాత్రం వినాయకచవితి పండుగ తర్వాతే యూరియా వస్తుందని చెబుతున్నారు. వచ్చిన రైతుల నుంచి ఆధార్ కార్డులు, పట్టాదార్ పాస్ పుస్తకాలు స్వీకరించి టోకెన్లు అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. సహనం నశించిన రైతులు రోడ్లెక్కుతున్నారు. ఎక్కడికక్కడ ఆందోళనలు చేస్తున్నారు. వీరికి సీపీఐ(ఎం), బీఆర్ఎస్, రైతు సంఘం, తదితర ప్రజాసంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. రైతుల సమస్యల్ని తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాయి.

మెదక్ జిల్లా నర్సాపూర్ వ్యవసాయ సహకార కేంద్రం వద్దకు రైతులు ఉదయమే పెద్దఎత్తున తరలివచ్చారు. యూరియా రాలేదని తెలుసుకున్న రైతులు అంబేద్కర్ చౌరస్తాలో గంటపాటు రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి రైతులకు మద్దతుగా కూర్చున్నారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యేకు, రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యేని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో అన్నదాతలు ఆరు గంటల పాటు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఫర్టిలైజర్ వ్యాపారులు టోకెన్లు రాయించుకొని ఇష్టం వచ్చినవారికి యూరియా అందిస్తూ మిగతా రైతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టోకెన్లు ఇచ్చిన రైతులకు రెండు రోజుల్లో యూరియాను అందిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. బాలానగర్ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల వద్ద రైతులు పాసుబుక్కులు పట్టుకొని బారులు తీరారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయానికి మంగళవారం ఉదయం ఒక లారీలో 300 బ్యాగుల యూరియా రావడంతో ముందస్తుగా టోకెన్లు తీసుకున్న రైతులకు పంపిణీ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో పీఏసీఎస్ కార్యాలయం ముందు క్యూలైన్‌లో నిలబడ్డారు.

రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద సీపీఐ(ఎం) నాయకులు రైతులతో కలిసి నిరసన తెలిపారు. వికారాబాద్ జిల్లా మర్పల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో న్యూ బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం వరకు రైతులతో కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.

వేములపల్లి మండలం సల్కునూర్ పీఏసీఎస్ వద్ద రైతులు చెప్పులు లైన్‌లో పెట్టి బార్లు తీరారు. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలోని బేతవోలు సహకార సంఘ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.హనుమకొండ జిల్లా పరకాలలోని మాదరం సొసైటీ దగ్గర 5 గంటలకే క్యూ లైన్ మొదలైంది. 360 బస్తాలు మాత్రమే రావడంతో రైతులు తోసుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. జయశంకర్–భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట రైతులు బారులు తీరారు.



# గనుపతుల వద్ద డీజేలు,ప్యాడ్ బ్యాండ్ లు నిషేధం. జగిత్యాల సిఐ కరుణాకర్




జగిత్యాల సిఐ కరుణాకర్

జగిత్యాల అమృత్ తెలంగాణ ఆగస్టు 26 జగిత్యాల పట్టణ పరిసర గ్రామంలో డీజేలు, ప్యాడ్ బ్యాండ్ లకు అనుమతి లేదని పట్టణ సీఐ కరుణాకర్ తెలిపారు,బుధవారం నుండి ప్రారంభం కానున్న గణపతి నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. గణపతి మండపాల వద్ద ప్యాడ్ బ్యాండ్, డిజేలు నిషేధమని, నిబంధనలు అతిక్రమిస్తే మండపాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో అల్లర్లకు పాల్పడిన సుమారు 100 మంది రౌడీ షీటర్లను బైండొవర్ చేసినట్లు తెలిపారు.భక్తి పాటలతో,భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని,మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# ఆదిలాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రిన్సిపల్స్ సమావేశం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రిన్సిపల్స్ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సందర్శించారు. ఈ సమావేశానికి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావుకూడా హాజరయ్యారు. ఈ సందర్భంలో అసిస్టెంట్ కలెక్టర్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరిస్థితుల గురించి, అలాగే ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రవేశాలు పెంచుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యా ప్రమాణాలు మరియు అకడమిక్ విషయాలపై కొన్ని సూచనలు అందించారు. మరియు ప్రత్యేక అధికారి ప్రభుత్వ జూనియర్ కళాశాలతాంసి మరియు తలమడుగు సందర్శనం జరిగింది జై గణేష్ కుమార్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి,ఆదిలాబాద్ వివిధ అధికారులు పాల్గొన్నారు

# ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వద్దు.. మట్టి గణపతులు ముద్దు



సదాశివ నగర్ : అమృత్ తెలంగాణ: మండలంలోని శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు మంగళవారం వారు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వద్దు.. మట్టి గణపతులు ముద్దు అని విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు.

# వర్షకొండ ప్రభుత్వ పాఠశాలలో మట్టి వినాయకుల పంపిణీ

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 26 మండలంలోని వర్షకోండ గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ హితం కోసం మట్టి వినాయకులనే పూజించాలనే ఉద్దేశ్యంతో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం 100 మట్టి వినాయకులను విద్యార్థులకు పంపిణీ చేశారు. అందరూ మట్టి విగ్రహాలనే పెట్టాలని పర్యావరణాన్ని కాపాడాలని ఉపాధ్యాయులు కోరారు,ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ పోనుకంటి వెంకట్, లయన్స్ క్లబ్ మెట్ పల్లి అధ్యక్షుడు వెల్మల శ్రీనివాస్ రావు, మాజీ ప్రెసిడెంట్ ఇల్లేందుల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మర్రి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

మహిళా మండల విఓఎస్ సభ్యులు ప్రహ్లాద లక్ష్మి, ఎస్ కె అప్సర, ఎస్ కె రుక్సానా విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో 100 ప్లేట్లను, 10 వేల రూపాయల విలువైన వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ పోనుకంటి వెంకట్, లయన్స్ క్లబ్ మెట్ పల్లి అధ్యక్షుడు వెళ్మల శ్రీనివాస్ రావు, మాజీ ప్రెసిడెంట్ ఇల్లేందుల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మర్రి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.







మట్టి విగ్రహాలతో ఉపాధ్యాయులు విద్యార్థులు

# సెప్టెంబర్ 1న కోరుట్లలో పెన్షన్ల పెంపు కోసం మహా గర్జన.

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 26 మండలంలో అన్ని గ్రామాల వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛనుదారులు, బీడీ కార్మికుల సన్నాహక సదస్సు విజయవంతం చేయాలని మంగళవారం కోరారు. జగిత్యాల జిల్లా కోరుట్లలో సెప్టెంబర్ 1న ఆసరా పెన్షన్ల పెంపు కోసం మహా గర్జన సదస్సు జరుగనుంది. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథి. వికలాంగుల పెన్షన్ రూ. 6000, ఇతర పెన్షన్లు రూ. 4000, తీవ్ర వైకల్యం గల వారికి రూ. 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 నెలలుగా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు వికలాంగులకు రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు.




# సిరికొండ మండలం కొండాపూర్ గ్రామ శివారులో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంట,మొక్క జొన్న పంటలను పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.











అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సిరికొండ మండలం కొండాపూర్ గ్రామ శివారులో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంట, మొక్క జొన్న పంటలను , సిరికొండ మండలం లో ప్రాథమిక సహకార వ్యవసాయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ వివరాలు,epaas యంత్రం,నానో యూరియా పై ఆరా అనంతరం KGBV విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్టోర్ రూం, వంటగది, హాజరు రిజిష్టర్, FRS, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్న తీరును పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సిరికొండ మండలలో పర్యటించారు.

ఇటీవలే ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మొక్క జొన్న పంటలను పరిశీలించారు.

దాదాపుగా 7,8 ఎకరాలలో నష్టపోయిన పంట వివరాలను అడిగి తెలుసుకున్నారు.

చిక్ మాన్ ప్రాజెక్ట్ నుండి వస్తున్న నీటిప్రవహానికి గేటు లేకపోవడం తో నీరు పంటలోకి చేరుతున్నదని, గేటు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు .

తదుపరి సిరికొండ లోని ప్రాథమిక సహకార వ్యవసాయ కేంద్రాన్ని సందర్శించి యూరియా స్టాక్, epaas యంత్రాల పనితీరు, నానో యూరియా వాడే విధంగా అవగాహన పై సంబధిత అధికారులను అడిగి తెలుసుకొని, రైతులు క్యూ లైన్ కట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, ఒకేసారి ఎక్కువ మొత్తం లో యూరియా కొనకుండా అవసరమైనంత వరకు మాత్రమే తీసుకోవాలని, సరిపడినంత యూరియా ఉందని, యూరియా కొరత లేదని తెలిపారు.

అనంతరం కేజీబీవీ సిరికొండ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం ఉంటుందా లేదా అని తెలుసుకోవడం జరిగింది . మెనూ ప్రకారం ఉన్నటువంటి భోజనం పిల్లలు చేస్తున్నట్టు గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో పిల్లల హాజరు శాతం ఎక్కువగా ఉండే విధంగా చూడవలసిందిగా అదేశించారు. ఇంటర్మీడియట్ అడ్మినిస్ట్రేషన్ లో పిల్లల సంఖ్య ను పెంచాలని అదేశించారు. యూనిఫామ్ ,ల్యాబ్ మెటీరియల్స్,IFP గురించి అడిగి తెలుసు కున్నారు.

విద్యార్థిను స్టాప్ అటెండర్స్ చెక్ చెయ్యడం జరిగింది.

పిల్లలతో మాట్లాడుతూ ఇంటర్ పిల్లలకు కెరీర్ గైడెన్స్ దిశగా కొన్ని సలహాలను ఇవ్వడం జరిగింది.

పాఠశాలలోని sick room, డార్మెటరి ను సందర్శించి మెడిసిన్స్ గురించి ఏఎన్ఎం ద్వారా సమాచారాన్ని తెలుసుకున్నారు.

సిరికొండ కేజీబీవీ లోని సమస్యల గురించి నీరు, కోతులు, అడవి పందుల , పాముల వస్తున్నాయని వీటి వల్ల ఇబ్బంది పడుతున్నామని, పాఠశాల తరపున రోడ్డు సమస్యను కలెక్టర్ దృష్టి కి తీసుకు వెళ్ళగా సానుకూలంగా స్పందించి ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట MRO తుకారాం, ఎంపీడీవో, ప్రిన్సిపల్ సంధ్యారాణి, డి ఏ ఓ శ్రీధర్ స్వామి, ఏ ఈ ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు

# రైతులకు నానో యూరియా వినియోగంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 26 కోరుట్ల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు దండ రమేష్ మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఖరీదైన ఎరువులు, అధిక ఉత్పత్తి ఖర్చుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇఫ్కో ద్వారా ప్రవేశపెట్టిన నానో యూరియా రైతులకు ఆశాకిరణంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. 500 మిల్లీ లీటర్ల నానో యూరియా 45 కిలోల గ్రాన్యూలర్ యూరియాకు సమానం. ఇది నేల ద్వారా నత్రజని వృథాను తగ్గించి, పర్యావరణానికి హానికరం కాదని, రైతులకు ఖర్చు తగ్గిస్తుందని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# ఏకదంతుడికి ఘన స్వాగతం పలికిన భక్తులు

బాల్కొండ :అమృత్ తెలంగాణ: వినాయక చవితి సందర్భంగా వినాయకుడి విగ్రహాలు వివిధ రూపాలలో కొలువుదీరాయి. వీటిని కొనుగోలు చేసిన అనంతరం వినాయకుడిని స్వాగతం పలకడానికి యువకులు, భక్తులు వివిధ రకాలుగా స్వాగతం పలకడానికి ఘనంగా ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా బాల్కొండ మండల కేంద్రంలోని సి వై ఎస్ యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి సాంస్కృతిక పరమైన రీతిలో ఘనంగా స్వాగతం పలికారు. విద్యుత్ దీపాల వెలుగుతో



అలంకరించిన గొడుగులు ఉపయోగిస్తూ , బ్యాండ్ మేళం మోగిస్తూ ఘనంగా స్వాగతించారు.

# వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు, వంతెనలు, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా లతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశం






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు, వంతెనలు, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర లతో కలిసి మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతత ఆర్డిఓ సీఈఓ, డిపిఓ ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఈఈ పిఆర్ ట్రైబల్, ఇంజనీరింగ్ అధికారులు,, ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లతో క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు దెబ్బతిన్న రోడ్లను అంచనాలతో తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించడం. ఇళ్ళు ముంపునకు శాశ్వత ఇంజనీరింగ్ పరిష్కారం నీట మునిగిన ఇళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కోసం ఇంటి స్థలం ప్రతిపాదన అంచనాలతో కూడిన నీటిపారుదల ప్రాజెక్టుల తాత్కాలిక , శాశ్వత మరమ్మతులు పై ఆయా మండలాల్లో నెలకొన్న వర్ష భీభత్సం వల్ల డ్యామేజ్ అయిన వివరాల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖలు రూపొందించిన PPT ని పరిశీలించారు . వర్షానికి డామేజ్ అయినా నాళాలు, మినీ బ్రిడ్జ్ లను పర్మినెంట్ గా సరి చేసేందుకు ప్రణాళిక తయారుచేయాలని, చిన్న చిన్న డామేజ్ లకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి పరిష్కారం చూపాలని, దేహగామ లో ముంపు గృహల వారికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చి ఉంటే వారికి new దేహగాం లో 5 ఎకరాలు, ప్రభుత్వ భూమి లో ఇదిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ, కొత్తగా కట్టిన బ్రిడ్జ్ దగ్గర రోడ్ గుంతకు గురవుతే అది కాంట్రాక్టు బాధ్యత తీసుకొని ఆ గుంతను మళ్ళీ రిపీట్ కాకుండా శాశ్వత మరమ్మతులు చేయాలనీ, ప్రత్యామ్నాయ మార్గాలు కాకుండా డామేజ్ అయిన కల్వర్ట్ లు, బ్రిడ్జ్ లకు పర్మినెంట్ సొల్యూషన్ చూడాలని అన్నారు. ఈ సందర్భంగా మండలాల్లో ఎక్కడెక్కడ డ్యామేజ్ అయిన వివరాల ను తహసీల్దార్లు కలెక్టర్ కు వివరించారు.

ఆగస్టు చివరి వారం లో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని పూర్తి వివరాలతో హాజరు కావాలని తెలిపారు

# గణపతి నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు.

- జిల్లా వ్యాప్తంగా 600 మంది సిబ్బందితో ప్రత్యేక కార్యచరణ.
- ప్రధాన పట్టణాలలో క్లస్టర్లు, సెక్టర్లు వారిగా విభజించి బందోబస్తు ఏర్పాటు.
- మూడు షిఫ్ట్‌ల్లో నిరంతరం గస్తీ తో పర్యవేక్షిస్తూ విధులు.
- ప్రతి క్లస్టర్ కు సీఐ స్థాయి అధికారి నియామకం.
- 400 సీసీ కెమెరాలతో నిఘా.
- సాయంత్రం 5 - 12పుట్ పెట్రోలింగ్ ద్వారా పర్యవేక్షణ.
- జిల్లావ్యాప్తంగా 1200 పైచిలుకు గణపతి విగ్రహాల ప్రతిష్టాపన.
- ప్రతి గణపతి మండపానికి జియో ట్యాగ్
- గణపతి నవరాత్రి ఉత్సవాలకు పోలీసు వ్యవస్థ పూర్తి సంసిద్ధం
- గణపతి మండప కమిటీ సభ్యులు పోలీసులు సూచించిన సూచనలు పాటించాలి.
- ప్రజలందరూ కలిసికట్టుగా ఉంటూ ఉత్సవాలను విజయవంతం చేద్దాం.
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా నందు రేపటి నుండి 11 రోజులపాటు నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని, గణపతి నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన పోలీసు బందోబస్తును జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ముందుగా జిల్లా ప్రజలకు గణపతి నవరాత్రి ఉత్సవాలకు మరియు వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కలిసిమెలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రానున్న పండగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి పోలీసు అధికారులకు దిశా నిర్దేశం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ, గణపతి మండప సభ్యులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పోలీసుల ద్వారా తెలియజేసిన సూచనలను తప్పకుండా పాటించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 600 మంది పోలీసు సిబ్బందితో గణపతి నవరాత్రి ఉత్సవాలకు బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రధానమైన పట్టణాలలో క్లస్టర్లు మరియు సెక్టార్లుగా విభజించి బందోబస్తు పర్యవేక్షించిన ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ పట్టణంలో ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ల పరిధిలో 11 సెక్టార్లుగా విభజించి బందోబస్తును రూపొందించినట్లు తెలిపారు. ఈ 11 సెక్టార్లలో ఉన్న ప్రాంతాలలోని గణపతి మండపాలను సిబ్బంది రెండు గ్రూపులుగా మూడు షిఫ్టుల్లో గస్తీ నిర్వహిస్తూ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి సెక్టార్ కి రిజర్వ్ మరియు ఎస్ఐ స్థాయి అధికారిని పర్యవేక్షించడానికి నియమించడం జరిగిందని తెలిపారు. మొత్తం ప్రాంతాన్ని నాలుగు క్లస్టర్లుగా విభజించి ఒక క్లస్టర్ కి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించి బందోబస్తును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గణపతి మండపాన్ని జియో ట్యాగ్ చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24 గంటలు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ జిల్లా లో ఉన్నటువంటి నిమర్జనం ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి మొదటి రోజు నుండే బందోబస్తు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.



ముఖ్యంగా పలు సమస్యాత్మక ప్రాంతాలలో శాశ్వతంగా 11 రోజులపాటు పికెట్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గణపతి మండపాల వద్ద మండప నిర్వహకులు పోలీసు సూచించినటువంటి సూచనలను పాటించాలని తెలిపారు. సాయంత్రం ఐదు నుండి 12 గంటల వరకు రిజర్వ్ బృందంతో చే ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గణపతి నిమర్జనం ప్రదేశాలైనటువంటి చాందా మరియు పెనుగంగా ప్రదేశాలలో మహిళా సిబ్బందిని కేటాయించి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సిసిటీవీ కెమెరాలను పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా నందు ఎలాంటి అసత్య ప్రచారాలు జరగకుండా సోషల్ మీడియా బృందం పర్యవేక్షిస్తుందని, ప్రజలను రెచ్చగొట్టేటువంటి అసత్యాలను ప్రచారం చేసిన వారిపై మరియు వాట్సాప్ గ్రూపు యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు పాల్గొన్నారు.

# పగలు రెక్కీ ..రాత్రి దొంగతనాలు

నల్లగొండ :అమృత్ తెలంగాణ: గ్రామాలలో పగలు రెక్కి నిర్వహించి.ఖరీదైన కార్లలో రాత్రి సమయాలలో మహిళలతో కలిసి మేకల దొంగతనాలకు పాల్పడుతున్న నాలుగు అంతర్ జిల్లా దొంగల ముఠాలను అరెస్టు చేసినట్లు నల్గొండ జిల్లా జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గత కొంత కాలంగా జిల్లా లో మేకలు , గొర్రెలు దొంగతనం చేస్తున్ననాలుగు ముఠాలు దొంగల ముఠాలలో మొత్తం 16 మంది సభ్యుల ను అరెస్ట్. చేసి రెండులక్షల నలబై ఆరు వేల రూపాయల నగదు, 2 లక్ష డెబ్బైయిదు వేల రూపాయల విలువ గల 22 గొర్రెలు , 47 లక్షల విలువ గల 8 కార్లు సీజ్ చేసి రిమాండ్ తరలించినట్లు ప్రకటించారు. సోమవారం శాలిగౌరారం పోలీస్ వారు బైరవోనిబండ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీ చేపడుతున్న సమయంలో వారిని చూసి ఒక షిఫ్ట్ డిజైర్ కారు ఏపీ 09 బి క్యూ 3128 వాహనం వారి నుండి తప్పించుకొని పోవడానికి ప్రయత్నించగా వెంటనే శాలిగౌరారం పోలీస్ వారు అట్టి వాహనాన్ని పట్టుబడించి అందులో (03) మగవారు, (01) మహిళా ఉన్నారు. వారిని మా వద్ద ఉన్న ఫింగర్ ప్రింట్ స్కానర్ తో చెక్ చేయగా వారిపై గతంలో మేకల దొంగతనం కేసులు ఉన్నట్టు తేలింది. వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు సంపంగి వెంకటేష్ 2 వెంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సంపంగి శారద దాసర్ల వినోద్ కుమార్ ఏ కోటి వీరి పైన గతంలో నల్గొండ రూరల్ పిఎస్, కనగల్, చందూర్, విజయపురి,




నార్కట్ పల్లి, నల్గొండ 2 టౌన్, మర్రిగూడ, దేవరకొండ, శాలిగౌరారం, నాంపల్లి, మునుగోడు, చింతపల్లి పిఎస్ లలో మేకల దొంగతనాల నేరాలలో నిందితులు. వీరు గతంలో జైలుకు వెళ్ళినా బైలు పై వచ్చిన ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి నేరాలు చేయాలనీ నిర్ణయించుకున్నారు. అని చెప్పారు.

# జిల్లా కేంద్రం లోని TTDC లో గణపతి ఉత్సవాల నేపథ్యంలో పర్యావరణ హితం కోసం బంకమట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా కేంద్రం లోని TTDC లో గణపతి ఉత్సవాల నేపథ్యంలో పర్యావరణ హితం కోసం బంకమట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, కేంద్రం, కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , 2000 SHG గ్రూపులకు , 1000 MEPA R.Pలకూ బంకమట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. పర్యావరణాన్ని రక్షించేందుకు, నదులలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల కలిగే హానిని నివారించేందుకు దోహదపడుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిడి డి ఆర్ డి ఏ రవీందర్ పిడి మెక్మా ఏపీవోలు వెల్ఫేర్ అధికారి రాజలింగు, సంక్షేమ సిబ్బంది, కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# వర్ష నష్టం అంచనాలు సిద్ధం చేయండి జిల్లా కలెక్టర్ ఆదేశం.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు, రహదారులు, భవనాలకు అధిక నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాఖల వారీగా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖలకు సంబంధించిన వరద నష్టం, సర్వే తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టంపై ప్రతి శాఖ క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 29 లోపు సర్వే పూర్తి చేసి నివేదికను అందజేయాలని, అలాగే సంబంధిత శాఖల హెచ్‌వోడీలకు కూడా నివేదికలు పంపాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి రాజ నర్సయ్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ, నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలు అందించాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : మహిళలు విభిన్న రంగాల్లో స్వయం ఉపాధి పొందేలా శిక్షణలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం చించోలి సమీపంలోని మహిళా ప్రాంగణంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ప్రాంగణంలో సర్పంచ్‌లు, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు, మహిళా సంఘాలు, కిశోర బాలికలు తదితరులకు అనేక శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని,

అలాగే పీఎం విశ్వకర్మ పథకం కింద బ్యూటీషియన్, కంప్యూటర్, కుట్టు రంగాల్లో శిక్షణలు పూర్తయ్యాయని మహిళా ప్రాంగణ0 జిల్లా మేనేజర్ విజయలక్ష్మి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్వయం ఉపాధి కల్పించేలా మహిళలకు కుట్టుమిషన్, అల్లికలు, టైలరింగ్, బ్యూటీ పార్లర్, పేపర్ బ్యాగ్ తయారీ, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటి రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. మండలాల వారీగా ఆసక్తి గల మహిళలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి, అధిక సంఖ్యలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు విజయలక్ష్మి, మోహన్ సింగ్, నరసింహారెడ్డి, శంకర్, సిడిపిఓ సరిత, మహిళా ప్రాంగణ0 అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# మహిళల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డా.ప్రవీణారెడ్డి

జన్నారం :అమృత్ తెలంగాణ: జన్నారం దండేపల్లి లక్షట్ పేట కడెం దస్తరాబాద్ మండలాల మహిళల గుండెల్లో చిరస్థాయిగా వ్యక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ డా. ప్రవీణారెడ్డి అని జన్నారం మండల మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జన్నారం మండల కేంద్రంలోని డీసెంట్ మెడికల్ ముందు డా. ప్రవీణారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మండలాల మహిళలకు ఎంతోమందికి కాన్పులు చేసి అమ్మ అనిపించుకున్న మహా నాయకురాలు అన్నారు. పేద ప్రజలకు తమ సేవలు అందించిన వ్యక్తి అని కొనియాడారు. అనారోగ్యంతో



ఇటీవలే మృతి చెందడం బాధాకరమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రావు కొంతం శంకరయ్య కాసెట్టి లక్ష్మణ్ రజాక్, సిటిమల భరత్ కుమార్ ఇందయ్య మున్వర్ అలీ ఖాన్, చిలువేరు నరసయ్య, బోర్లకుంట ప్రభుదాస్, ముత్యం రాజన్న శ్రీరాముల గంగాధర్ రవి ముదిరాజ్, డా. లక్ష్మణ్ ప్రవీణారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ - అధికారులకు పలు ఆదేశాలు చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి జానకి షర్మిల ఐపీఎస్






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి ఇళ్లలో దొంగతనాల నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టి మహిళలు, పిల్లలపై నేరాలు తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్ మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటి పై దృష్టి సారించండి.. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఈ రోజు నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. "జిల్లాలో నేరాలను అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా కఠిన చర్యలు చేపట్టాలని,ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లపై వాహన రద్దీ తగ్గేలా ముందస్తు చర్యలు తీసుకోవాలి" అని తెలియ జేశారు ముఖ్యంగా ఇళ్లలో జరిగే దొంగతనాలు ప్రజలకు ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నాయని, వాటిని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. "మహిళలు, పిల్లలపై నేరాలు తగ్గించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ, కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. మరియు జిల్లాలో అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో ఉండాలని సూచించారు.లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ఈ కేసుల ఛేదనకు సర్కిల్ పరిధిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేయాలన్నారు అంతేకాకుండా జిల్లాలో నేరాల సంఖ్యను తగ్గించేందుకు,నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న రౌడీ షీటర్లను ముందస్తుగా గమనించి వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక నిఘా అవసరమని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, సైబర్ మోసాలు,డ్రగ్ దుర్వినియోగం మరియు ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని యస్.హెచ్.ఓ లకు సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆన్లైన్ లో వీడియో కాల్స్ చేసి, పోలీసు అధికారులం అంటే నమ్మరాదని, ఏ పోలీస్ అధికారి వీడియో కాల్స్ చేయరని గుర్తించాలని అన్నారు. డిజిటల్ అరెస్ట్ లు ఉండవు, ఫిజికల్ అరెస్ట్ మాత్రమే ఉంటుందన్నారు. సైబర్ స్లేవరీ పేరుతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇతర దేశాలకు పంపి ఇబ్బందులకు గురిచేస్తారని అన్నారు. జిల్లా ప్రజలు ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి గంట (Golden Hour) లోపు 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www. cybercrime. gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. దొంగతనం,ఆస్తి సంభందిత నేరాలకు సంబంధించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలని కొత్తగా వచ్చిన అంబిస్ టెక్నాలజీని వినియోగించి, ఛాన్స్ ప్రింట్ ద్వారా కేసులను ఛేదించాలని అన్నారు. యన్.డి.పి.యస్. కేసులలో నేరస్తులపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేస్తూ, మద్యం తాగి వాహనాలను నడిపే వాహన దారీలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. రేపటి నుండి వినాయక నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పండగ మొదలు నుండి నిమజ్జన శోభాయాత్ర వరకు ఎలాంటి భద్రతా లోపం లేకుండా అన్ని ఏర్పాట్లు చేసి, తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏ.ఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి ఖానాపూర్, నైలు భైంసా రూరల్, గోపీనాథ్ భైంసా టౌన్ , గోవర్ధన్ రెడ్డి సోన్ ,ప్రవీణ్ కుమార్ నిర్మల్ టౌన్,కృష్ణ నిర్మల్ రూరల్, మల్లేష్ ముధోల్ , సి సి ఎస్ ఇన్స్పెక్టర్ మల్లేష్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్, సమ్మయ్య, సాయి కుమార్ గౌడ్,అన్ని స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# జక్కుల సాంబన్న కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు పాయల్ శంకర్



జందాపూర్ గ్రామానికి చెందిన మరణించిన జక్కుల సాంబన్న కుటుంబాన్ని పరామర్శిస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ గ్రామీణ న్యూస్ ఇటీవల మృతిచెందిన జక్కుల సాంబన్న కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు సాంబన్న ఎలా మరణించారని అడిగి తెలుసుకున్నారు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు కుటుంబానికి ఆర్థికంగా చేయూత అందించారు అలాగే లిఇటీవల కాలంలో వర్షం జందాపూర్ గ్రామం చెరువు నిండుకుండలం మారిందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తెలియజేశారు గ్రామస్తుల మేరకు చెరువును పరిశీలించారు నీరు ఎక్కువ ఉన్నందున నీరు బయటకు పంపాలని గ్రామస్తులు తెలియజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు చుట్టుపక్కల రైతులకు పట్ట ఉన్నదో వారికి ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని నష్టపరియం ఇప్పిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉష్కం రఘుపతి పుప్పాల లింగన్న నాగుల నారాయణ తదితరులు పాల్గొన్నారు

# రోగుల రక్త నమూనాలు సేకరించాలి..



తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: జ్వరం వచ్చిన రోగుల రక్తనమూనాలు సేకరిస్తు చికిత్స అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అన్నారు. మంగళవారం జ్వరాల నియంత్రణలో భాగంగా తంగళ్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెఓ మాట్లాడుతూ జ్వరాల నివారణకు డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, ఆశాలు ఇంటింటి సర్వే నిర్వహిస్తు ఆంటీ లార్వాలను తొలగించాలన్నారు. జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరిస్తు చికిత్స అందించాలని పీహెచ్సీ వైద్యాధికారికి సూచించారు. మందుల నిల్వలను పరిశీలించి సరిపడా మందులను నిల్వ ఉంచుకోవాలని, ఆరోగ్య మహిళ పరీక్షలు పెంపొందించాలని పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ అఫీజా కు సూచించారు. అనంతరం డెంగ్యూ నివారణలో భాగంగా ఇందిరానగర్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత, రాపిడ్ యాక్షన్ టీం సూపర్ వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖెల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుం దనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

# సెకండ్ ఇన్నింగ్స్ కి రెడీ అంటున్న ముద్దుగుమ్మ..!




బెంగళూరు భామ ప్రణీత నటించిన తక్కువ సినిమాలతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోకపోయినా సరే ప్రణీత అంటే ఇష్టపడే ప్రేక్షకులు కూడా ఉన్నారని చెప్పొచ్చు. కన్నడంలో పోకిరి రీమేక్ సినిమాతో తెరంగేట్రం చేసిన ప్రణీత తెలుగులో కూడా సినిమాలు చేసింది. యువ హీరోలు తనీష్ రామ్ సినిమాల్లో నటించిన ప్రణీత సుభాష్ పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో కూడా నటించి మెప్పించింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే సడెన్ గా అమ్మడు పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చింది. బిజినెస్ మెన్ నితిన్ రాజ్ తో ప్రణీత పెళ్లి అందరిని సర్ ప్రైజ్ చేసింది. ప్రణీతకి అప్పుడే పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేకపోయినా నితిన్ రాజ్ పెళ్లి ప్రపోజల్ తెచ్చే సరికి ఆమె కాదనలేకపోయిందట. ఈ జూన్ లో ఒక బేబీకి కూడా జన్మనిచ్చింది ప్రణీత. ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రణీత కరోనా లాక్ డౌన్ టైం లో తన సోషల్ యాక్టివిటీస్ తో ప్రేక్షకులను అలరించింది. తనవంతు సాయంగా కొవిడ్ లాక్ డౌన్ టైం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది ప్రణీత. ఇక ఇప్పుడు ప్రణీత మళ్లీ సినిమాలు చేసేందుకు రెడీ అంటుంది. సెకండ్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ ఒక మదర్ గా నా కర్తవ్యాన్ని పూర్తి చేశాను.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ చెప్పింది. పాపని పుట్టగానే నీ కర్తవ్యం పూర్తయిందా అంటూ ప్రణీత మీద నెటిజెన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే భర్త ఎంత బిజినెస్ మెన్ అయినా కూడా తనకంటూ ఒక జాబ్ రోల్ ఉండాలని మళ్లీ తనకు ఇంత క్రేజ్ తెచ్చిన సినిమాల పైనే ఫోకస్ చేయాలని చూస్తుంది ప్రణీత. అందుకే తన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అలరిస్తుంది. ఈమధ్యనే మళ్లీ తన హాట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది ప్రణీత.

# ఎన్టీఆరా.. మజాకా.. జపాన్ భాషలో రప్ఫాడించాడు..!

మెగా పవర్ స్టార్ రాంచరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో తెరకెక్కిన మూవీ 'ఆర్ఆర్ఆర్ (రౌద్రం రణం రుధిరం). మెగా నందమూరి అభిమానులతోపాటు యావత్ ఇండియన్ ప్రేక్షకులను 'ఆర్ఆర్ఆర్' మూవీ ఓ రేంజులో ఆకట్టుకుంది. విడుదలకు ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచిన రాజమౌళి అందుకు తగ్గట్టుగానే 'ఆర్ఆర్ఆర్'ను తెరకెక్కించింది.'అల్లూరి'గా రాంచరణ్ కొమురంభీంగా రాంచరణ్ సీతగా అలియాభట్ బ్రిటిష్ ప్రిన్సెస్ గా ఓలివియాలు నటించారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ వెటరన్ బ్యూటీ శ్రియ శరణ్ సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నెలకొల్పి నిర్మాతలకు కాసులవర్షం కురిపించింది. తాజాగా ఈ మూవీని జపాన్ భాషలోనూ విడుదల చేస్తున్నారు. ఈక్రమంలోనే 'ఆర్ఆర్ఆర్' బృందం జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తోంది. ఉదయం నుంచే రాంచరణ్ ఉపాసన ఎన్టీఆర్ ప్రణతి రాజమౌళి రమ తదితరులు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్ ను ఓ రేంజులో చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి. కొద్దిసేపటి క్రితమే 'ఆర్ఆర్ఆర్' బృందం టోక్యో వీధుల్లో 'దోస్తీ' పాటకు సందడి చేస్తూ రోడ్డును దాటారు. ఈ వీడియోను ఎన్టీఆర్ రాంచరణ్ పోస్టు చేయగా వైరల్ అయింది. అయితే తాజాగా ఎన్టీఆర్ అభిమానులు మరో వీడియోను నెట్టింట్లో వైరల్ చేస్తున్నారు. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా టోక్యోలో 'ఆర్ఆర్ఆర్' టీం మీడియా ప్రెస్ మీట్ నిర్వహించింది. అయితే ఎన్టీఆర్ ఎవరూ ఊహించని విధంగా జపాన్ భాషలో మాట్లాడి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. జపాన్ భాషలో అభిమానులను పలుకరించడంతోపాటు వారిని ఉత్తేజపరిచాడు. సుమారు 70 సెకన్ల నిడివితో ఉన్న ఈ వీడియో ఎన్టీఆర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.






అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com